# విధి వేసిన శిక్ష

★

రచన: శ్రీ దూలం నారాయణ.

RAJ BHAVAN
MADRAS - 600 022



I am glad to know that the 40th year annual number of the Telugu Monthly Kathanjali will be released soon, carrying the articles of great intellectuals of Andhra Pradesh. On this happy occasion, I offer my best wishes to the readers of "Kathanjali".

(Sd.) Prabhudas B. PATWARI
(Governor or Tamil Nadu)

"వనజా!

నిజం. ఈ హృదయం సంతోష సంద్రంలో మునిగి మునకలు వేస్తోంది. మధురామృతం త్రాగినట్లు; సౌఖ్య సామ్రాజ్యానికి సామ్రాట్టు నయినట్లు; అతిశయోక్తి కాదు. అబద్ధంకాదు నిజం.

ఎందుకింత హాయి? ఎక్కడిదీ మధురానుభూతి! చెప్పను. కాని-నా యెదమాత్రం ఏదో! అవ్యక్త హాయి వలన స్పందిస్తోంది. స్పందన సుఖాన్నిస్తోంది. ఆ సుఖం కాలాన్ని మేస్తోంది. ఈ సౌఖ్యం పాతకొత్తల మేలి కలయికనా? ఈ కలయికలో యింత సుఖముందని ముందే తెలిస్తే ఎంత బావుండేది? అయ్యో! కాలమంతా వ్యర్థమైపోయింది. ఇన్నేళ్ళు నిస్సారంగా గడచిపోయాయి. అంత జీవితం వృధా! వృధా! ఆ వృధాకాల వ్యయాన్ని స్మరిస్తూ కూర్చుంటే వ్యథేలభ్యం కౌనా? కౌను.

ఇప్పుడు నాకనిపిస్తుంది, ఎందుకు అలాంటి నికృష్ట వ్యసనాలకు అలవాటయ్యానని, దురూహాలెందుకు దూరం చేయలేక పోయానని, మనసునెందు కంతగా మలిన పరచానని.

నువ్వు నవ్వుతున్నావా? ఈ మాత్రం అప్పుడాలోచిస్తే బ్రతుకు ఎంతో సాఫీగా గడచిపోయేదని. నా పేరు ప్రతిష్ఠలకు చదలు పట్టకపోయేదని, అబ్బ! ప్లీజ్-! నువ్వు నవ్వకు. నీ నవ్వులో అనల్ప భావముంటుంది. నా కర్థమవదు అర్థంగాని ఆవేదన ఉంటుంది. నేనదిభరించలేను. నీనవ్వు పూసిన పుచ్చపువ్వులా ఉండదు. వేసవి రేయిలో విరగగాచిన వెన్నెలలా కూడా ఉండదు. వర్షాకాలం పున్నమి చంద్రుడు మేఘాల చాటున దాగి నవ్విన నవ్వులా ఉంటుంది. ఆనవ్వులో కన్నీరుంటుంది, కాని నాలాంటి వాళ్ళకు కనబడదు. కన్నీటివెనుక వివ భజని చూగలేవు.

కవిత మీద వ్రాసి కాలం వ్యర్థం చేస్తున్నాడను కోకు. ఈ సమయంలో నీతో మనసుదీరా మాట్లాడలని_ నీ ఒడిలో తలదాచుకుని కరువుదీరా ఏడ్వాలని భళే ఇదిగావుంది. కాని నీవు నాకు దూరంగా ఉన్నావు ఏం చేయను ?

ప్రస్తుతం నా ఆహం పటాపంచలైపోయింది, కనుక నిన్ను 'వనూ ! నన్ను క్షమించవూ !' అని అడగాలని ఉంది. కాని ఏమోహంతో నీ వద్దకు రాను ! ఆ వేళ... ఉహ్ ! ఆ సంఘటన తలచుకుంటేనే_ పరమ పాపినైన నేను ఇంకా ఎందుకు సజీవంగా ఉన్నాననిపిస్తుంది. నవనీతంకంటే మెత్తనైన నీ హృదయాన్ని ఎంత కఠినంగా గాయపరచాను !...పరమపావనివైన నిన్ను ఎంత నీచంగా కించపరచాను !...అందుకే కాబోలు నాకీ శిక్ష. అందుకే అందుకే...దేవుడు నన్నింత ఘోరంగా శపించాడు.

"వనూ !,

నాకు తెలుసు నేనేకాదు_నాలాంటి వారెందరిగా నిన్ను బాధించినా, అవమానపరచినా నీవు క్షమిస్తావని ! నేనీలోకపు చీకటిప్రవాహంలో కొట్టుకు పోతుంటే_ నీవి నిర్మల స్నేహామృతంతో చిరుదివ్వె వెలిగించి_ఆ వెలుగులో నన్ను జ్ఞాన పథంలోకి తీసుకవస్తావని నీపై నాకు ప్రగాఢ విశ్వాసముంది కాని_నా కోసం ఇక నిన్ను శ్రమపెట్ట దలచుకోలేదు. నన్నీ చీకటిలోనే బ్రతుక నివ్వు, ఈ చీకటిలోనే అంతంకానివ్వు.


నెయ్యిదీపాలతో వెదికినా నాలో మంచిగుణం మచ్చుకైనా కనబడదని నీకు తెలుసు. అలాంటప్పుడు ఈ సమాజం నన్నింతగా ఎందుకు గౌరవిస్తుంది ?


# పిండి రుబ్బే మెషిన్!!

SVE

* విద్యుత్ శక్తితో పరిగెత్తే క్రొత్త నమూనా పిండి రుబ్బే మెషిన్.
* ఇంటి పనికీ, హోటల్సుకూ, కేంటీన్ లకు చాలా వుపయోగమైనది.

**Silent Running, Long Life,**
**Mini Wet Grinder For House Use.**



మినివెట్ గ్రైండర్

ఇంటి పనులకుగాను "మిని వైట్" పిండి రుబ్బే మెషిన్ రెడీగా వున్నది.

విశేషాంశములు :—చూచుటకు అందముగా వుండును, చిరకాల మన్నిక, నిశ్శబ్దమైన నడుగు, ఖర్చులో తక్కువ.

ఆంధ్ర ప్రదేశానికి సెల్లింగ్ ఏజెంట్లు :-

గోవి బ్రదర్స్, 5-1-493 రాణిగంజ్, సికింద్రాబాద్ - 500 003.

: తయారించువారు :

Phone : 32023 & 31577

**Sri Venkateswara Engineering Works,**

54, Mettupalayam Road : : COIMBATORE-641 101.

**GOVERNOR**
**ANDHRA PRADESH**

I am happy to learn that KATHANJALI, the Illustrated Telugu Monthly, published from Madras is bringing out an Annual Number on the occasion of its 40th year of publication in the month of June 1978.

I have great pleasure in extending my cordial greetings to its readers and in wishing the venture every success.

(Sd.) SHARDA MUKERJEE

చెప్పనా? నేను గొప్పరచయితను కనుక. నా రచనల్లో ఉదాత్తభావాలు నిండి ఉంటవి కనుక. కాని లోకాని కేం తెలుసు? నా వ్రాతలకు-చేతలకు ఏమాత్రం సంబంధంలేదని! నేను సృష్టించే ప్రతిపాత్ర నేటి మన సమకాలీన సమాజానికి సంబంధించినదే. ఆ పాత్రలద్వారా నే చెడును పాతిపెట్టిస్తున్నా. మంచిని పైకి లేపుతున్నా, నేనుకూడా ఓ మూడంతస్తుల మేడ కట్టించుకున్నా. "అంబాసిడర్ని" సంపాదించుకున్నా. నేటిసమాజానికి నా రచనల అవసరం ఎంతో ఉంది. (నీలాంటివారి కనవసరం) ప్రజల దృష్టిలో నేను గొప్పవాణ్ణి (నీ దృష్టిలో ఎంతో అల్పుణ్ణి) నిదర్శనంకావాలంటే పాఠకులు నాకు వ్రాసిన వందల లేఖలు నీకు చూపించగలను. కాని నీ దృష్టిలో నా పాఠకులు, నేను ఎందుకూ పనికిరానివాళ్ళమని తెలుసు. అంతా తెలిసి ఎందుకు ఊరుకోలేకుంటావా? నేను తెలిసిన మూర్ఖుణ్ణి. తెలిసినప్పుడు మూర్ఖత్వం ఉండదని నీవంటే నేనేం చెప్పను.

నేను నిన్నెందుకు ఇష్టపడతానో తెలుసా? నీవు చాలా నీతులు చెప్పవు, మాటలతో గోతులు తీయవు. అమాయకులను నమ్మించి అపచారాలు చేయవు. అతిగా వాగవు, అవలక్షణాలకు లొంగవు. ప్రేమను బయటికి ప్రకటించవు. పోతే ఇన్నింటికంటే కూడా నీలో ఇంకో గొప్ప[illegible]మున్నది; అదేమంటే - ఆనందంలో పొంగిపోవు. ఆవేదనలో కృంగిపోవు. అందుకే నీవంటే నాకెంతో ఇష్టం. ఈ పైవాటన్నింటికి నేను పూర్తిగా వ్యతిరేకం.

మధుసుధలతో నిండి - తొణకని అమృత భాండం లాంటిదానివి నీవు. వెలితిదనంలో వెకిలిగా ధ్వనించే అసంపూర్ణ ఘటంలాంటి వాణ్ణి నేను. లోకంలో నాలాంటి వాళ్ళకేం? కోకొల్లలు. నీలాంటివారిదే కొరత.

నీవీ లేఖ చదివి ఓ నిట్టూర్పు విడుస్తావనుకుంటా. అవును. అంతకంటే నీ వింకేం చేయగలవు. నాకోసం చేయాలనుకున్న ప్రయత్నాలన్నీ చేశావు. అయినా నేను మారలేదు, నా మూర్ఖత్వం విడువలేదు. నీమాటలను - అతితెలివితో, వితండవాదంతో ఖండించాను. నేను గొప్పవక్తను. అంతకంటే గొప్పనైన వాచాలుణ్ణి. కనుక నీ-నామధ్య జరిగిన వాగ్యుద్ధంలో నీవోడిపోయావు. అప్పటి నీమాటల్లో వాస్తవం ఉంది. న్యాయం ఉంది నీతి ఉంది, నిజాయితీ ఉంది. కాని సంఘంలో నాకున్న

ప్రసిద్ధి పొందిన...

# "VICAWO"

జంకాళముసూ - బెడ్ షీట్లనే ఎల్లప్పుడూ

ఉపయోగించండి.


కమిషన్ పద్ధతిపై ఏజెంట్లు కావలెను.

: వివరములకు :

**VISALATCHI CARPET WORKS,**

P. B. No. 33, BHAVANI

(Via Erode, S. Rly.



MINISTER FOR
INFORMATION AND TOURISM

FORT ST. GEORGE
MADRAS-600 009

I am very happy to note that 'Kathanjali' have planned to bring out an annual number in connection with the completion of 40th year. Tastes differ from age to age. Illustrated Magazines have gained popularity and circulation in the recent years. We shall have to recast and redesign our productions according to changed tastes propelled by the Modern Age.

Let me convey my best wishes to the readers through your esteemed monthly.

(Sd.) Rm. VEERAPPAN

పరపతి దృష్ట్యా, పెద్దరికపు బురఖా తొడుక్కున్న అహంభావంచేత - నీతిని సమాధిచేశాను. నిజాయితీని హత్య చేశాను. వాస్తవాన్ని అవాస్తవంగా నిరూపించాను. వాస్తవాన్ని అవ్యక్తంగా నిరూపించాను. నీకన్యాయం చేశాను. పవిత్రప్రేమను తిరస్కరించాను. నిన్ను ఘోరాతి ఘోరంగా అవమాన పరచాను. మల్లెపువ్వు కంటే మృదువైన నీ మనసుకు సూదుల్లాంటి మాటలతో గాయపరచాను. అయినా, అప్పుడు నీవు నవ్వుతూనే ఉన్నావు, నవ్వుతూనే అన్నావు."

"కృష్ణా!

నీమాటలు నన్ను కవ్విస్తూలేవు. నవ్వును తెప్పిస్తున్నాయి. నీవు రచయితవేకావచ్చు. సంఘంలో నీకు ఎనలేని పేరు ప్రతిష్ఠలుండవచ్చు. కాని నీలో మానవత్వం లేదు. హృదయమనేది ఉన్నా,-అందులో గూడు కట్టుకొని ఉన్నది అమలిన ప్రేమకాదు. మలినస్వార్థం, సంకుచితం. నీ మాటల్లో ఎప్పుడూ ప్రేమ భావంకంటే కాముకత్వమే ఎక్కువ గోచరిస్తుండేది. కాబట్టి నీకు నేను సన్నిహితం కాలేకపోయాను. నీ చూపుల్లో కామం కొట్టవచ్చినట్లు అగపడుతుండేది. ఆ ఉన్మాదంలో నే- 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' అని నాతో అన్నప్పుడు నేను పెద్దగా సంతోషించలేదు. కారణం? నీవు చపలచిత్తునివి. ఏక్షణంలో ఎలా ప్రవర్తిస్తావో తెలియదు.

అయితే స్నేహమెందుకు చేశాను? నీతో సినిమాలకు షికార్లకు ఎందుకు వచ్చాను? చెప్పమంటావా? పిచ్చిగా


-: యువసాహిత్యం :-

మా వద్ద.....

1. ఏది స్వార్థం? ఏది త్యాగం? (కథలు) 4-00
2. సంఘుంచేసిన బొమ్మ (నాటికలు) 4-00

బాలసాహిత్యం...

1. బాలకథా మంజరి (కథలు) 0-50
2. గురుభక్తి (నాటికలు) 0-70
3. మంచి - చెడు (నాటికలు) 0-60

పై పుస్తకములు లభించును. ఏజంట్లకు 40% కమీషను, నేడే మీకు కావలసిన పుస్తకాలకు వ్రాయండి.


శ్రీ పద్మాలయ పబ్లికేషన్స్
చిన్న వీధి, :: అనకాపల్లి.
(విశాఖజిల్లా - 531 001)


నా వెంట తిరిగావు కొన్నాళ్ళు, దానికి కారణం నా అందం కావచ్చు. ఇంకేదో ఆకర్షణ కావచ్చు. నన్నో దేవతగా ఆరాధించావు. నాకు జీవితంలో ఓ 'తోడు' కావాలి కనుక స్నేహం చేసాను. మొదట అన్నీ సుగుణాలే అనిపించాయి నాకు, కాని తర్వాత తెలిసిందేమంటే నీవు ఊసరవెల్లిలాంటి వాడివని! మన మధ్య ఏర్పడిన స్నేహాన్ని కొన్నాళ్ళకు 'ప్రేమ'గా మార్చావు. ఆ ప్రేమకే అతి తెలివితో కామానికి గాలం వేద్దామని చూశావు. ఆవేశంతో నే నన్ను అనుభవించాలని ప్రయత్నించావు చాలాసార్లు. కాని ప్రయత్నాలు ఫలించలేదు. నేనందుకు అంగీకరిస్తూలేదని తెలుసుకుని నాపై పగబట్టావు. రాను రాను నీవు కీచకునిలా మారిపోయావు. ఏ మాత్రం యవ్వనపు బిగువుగల ఆడది కనబడ్డా, కామం నింపుకున్న కళ్ళలో చూచేవాడివి. ఈ అలవాటు కూడదని చాలా సార్లు చెప్పాను నీకు నా మాటలు పెడచెవిన పెట్టావు. నా దృష్టిలో సామాన్యునికి-నీకూ ఏసామ్యం కనబడలేదు. నీకోరికను తిరస్కరించానన్న అక్కసుతో నన్ను బ్లేమ్ చేశావు. నీకు-నాకూ అక్రమ సంబంధం ఉందని నీ ఫ్రెండ్స్‌తో చెప్పావు చెప్పించావు, ఎందుకు? కాని లొంగిపోతానని కలలోకూడా అనుకోకు. నేనేకాదు నీ నిజస్వరూపం తెలిసుకున్న ఏ ఆడదికూడా - నిన్ను అసహ్యించుకుంటుందే తప్ప, కన్నెత్తికూడా చూడదు. గొప్పరచయితవే అయినా, అంతకంటే గొప్ప సంపన్నునివే అయినా - తాళికట్టించుకోవాలనుకోదు.

సరే ఇప్పుడా విషయం అప్రస్తుతం. ఇకముందు ప్రవర్తించినా నేను పట్టించుకోను. కాని 'నన్నెందుకు బ్లేమ్ చేస్తున్నావు' అని నేనడిగిన ప్రశ్నకు - ఇల్లిటరేట్ కంటే అక్వర్డ్‌గా, అగ్లీగా 'నిన్ను బ్లేమ్ చేస్తూనేను,


We Wish "KATHANJALI" Should Celebrate Golden and Diamond Jubilee also...

**MOTORS SEI PUMPS**





**OUR RANGE OF PRODUCTS**

- ★ Excellant Performance.
- ★ Low Current Consumption.
- ★ Long Life.

- ★ Electric Motors, Single Phase 1/4 H. P. to 2 H. P. 3 Phase 1/2 H. P. to 20 H. P.
- ★ Centrifugal Pumps.
- ★ Domestic Pumps.
- ★ Monoblock Sets (3 H. P. to 10 H. P.)

Manufacturers :

**SOUTHERN ENGINEERING INDUSTRIALS**

343. AVANASHI ROAD : COIMBATORE - 641 037.

Branchs :--

30, THAMBUCHETTY STREET, MADRAS - 600 001.

88, ARUNACHALA ASARI STREET, SALEM-1.

నీ శ్యామితో రంకు నడుపుతున్నావో _ అందరనుకుంటు న్నారు' అని అన్నావు. అవమానపరచావు. కనుక ఇక నుంచి నీకూ _ నాకూ ఏవిధమైన సంబంధం లేదు. నీ చప లత్వం దృష్ట్యా నిన్నిప్పటికి మన్నిస్తున్నాను. ఇంకోసారి ఎక్కడైనా నాకు ఎత్తావో... ఇంటికి, ఒంటికీ కూడా క్షేమకరం కాదని గ్రహించు. ఆడది, అబల నన్నేం చేస్తుందని అనుకోకు, తలచుకుంటే నిన్ను సర్వ నాశనం చేయగలను. ఈ నామాటలు పెడచెవిన బెట్టి పూర్వం లాగే ప్రవర్తిస్తే మాత్రం... ఐవిల్ సీ... బై... బై...” అంటూ నవ్వుతూనే వెళ్ళిపోయావు.

‘ఆ మాటల్లో అమృతం _ విషం మిళితమై ఉన్నా యని తెలుసు. ఆవేదన_ప్రతీకారం కూడా కలిసి మెలసి ఉన్నాయని తెలుసు. ముఖ్యంగా నీవు చివరగా చెప్పిన మాటలు ఇప్పటికీ నా చెవుల్లో మారుమ్రోగుతున్నాయి. వనూ!

ఇప్పుడు నాపాపం పండింది. నాకు క్షీణదశ వచ్చింది.

(సశేషం)


కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 9-00.

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

కథాంజలి

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 001.